



## రోడ్డు భద్రతతోనే మన బిడ్డల భద్రత

జిల్లా ఎస్పీ డి.జానకి

2

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 23 | జనవరి | 2026 | పేజీలు: 08




# చిరకాల స్వప్నం నెరవేరిన వేళ

**వేల్పుచర్లకు బీటీ రోడ్డు**

**కాంగ్రెస్‌తోనే ప్రజాకాంక్ష నెరవేర్పు**

**నా ప్రజల ఆనందం చూస్తుంటే నా ఊరు గుర్తుకొస్తుంది**

**బిటి రోడ్డు పనులకు శ్రీకారం**

**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్**



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** చిరకాల స్వప్నం నెరవేరిన వేళ. ఎంతో కాలపు ఎదురు చూపులకు ఫుల్ స్టాఫ్ పడింది. బీటీ రోడ్డు లేక ఎంతో ఆహ్లాదంగా ఉన్న ఈ చిన్న వేల్పుచర్లకు బీటీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఇంతకాలం బిటి రోడ్డు లేకపోవడం దురదృష్ట కరమని, గత ప్రభుత్వ పాలకుల నిరక్షత్వం వల్ల అది నెరవేరలేక పోయిందని,ఆ కోరిక ఇప్పుడు తీరడంతో గ్రామ ప్రజలు ..మిగతా 2లో

## పక్కా ప్రణాళికతో కుడా ప్రగతి

**పెండింగ్ పనులు పూర్తి చేయాలి**

**పలు అభివృద్ధి పనుల చెల్లింపులపై సమీక్షించిన కలెక్టర్**




**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలసి జిల్లాలో పలు అభివృద్ధి పనులపైసంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్డు సంబంధించిన పెండింగ్ చెల్లింపులపై సమీక్షించి, సంబంధిత శాఖలు వెంటనే పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలన్నారు. రోడ్డు పనుల విషయంలో ఫేజ్?1లో పూర్తి అయిన పనుల పురోగతిని పరిశీలించి, ఫేజ్2లో రోడ్ల ..మిగతా 2లో

## జర్నలిజాన్ని పరిరక్షించుకుందాం

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**జర్నలిస్టులు కానివారిపై దృష్టి సారిస్తాం**

**జిల్లా ఎస్పీ సునీత రెడ్డి**

**టియూడబ్ల్యూజె (ఐజేయు )డైరీ ఆవిష్కరణ**






**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** జర్నలిజాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.గురువారం తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) డైరీ, జిల్లా అధ్యక్షులు మాధవరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ ..మిగతా 2లో

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## పక్కా ప్రణాళికతో కుడా ప్రగతి

**మొదటి పేజీ తరువాయి...**

నిర్మాణానికి భూసేకరణకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న వరంగల్ బస్ స్టాండ్ పనుల పురోగతి సమీక్షించి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలన్నారు. ఉర్సు గుట్ట సుందరీకరణ పనులను, దామెర చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు వేగవంతం చేయాలని అన్నారు. పాకాల సరస్సులో కొనసాగుతున్న పనులపై సమీక్ష నిర్వహించి, మరింత అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఖిలా వరంగల్ లోని పురావస్తు మ్యూజియంలోని మౌలిక వసతులు, నిర్వహణ, సందర్శకుల సౌకర్యాలపై సమీక్షించి, పురావస్తు శాఖతో సమన్వయంతో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. పైడిపల్లి ప్రాంతంలోని సుందరికరుణ అంశాలపై కూడా సమీక్షించి, పెండింగ్ సమస్యలను పరిష్కరించి పురోగతి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో 5 ఎకరాల స్థలాన్ని కుడా కు అభివృద్ధి నిమిత్తం వెంటనే అప్పగించటకు చర్యలు చేపట్టాలని జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో వరంగల్ ఆర్డీవో సుమ కుడా సిపిఓ అజిత్ రెడ్డి, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ జోనల్ మేనేజర్ స్వామి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతతోనే మన బిడ్డల భద్రత

**జిల్లా ఎస్పీ డి.జానకి**






**జడ్చర్ల, అక్షిత న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో, తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ప్రారంభించిన “అరైవ్ లైవ్” నినాదం మేరకు పట్టణాలలో మరియు పల్లె పల్లెనా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

ఈ క్రమంలో, రాజాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలేపల్లి సెజ్ ఆమ్నిల్ ఆంకాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

### హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం తప్పనిసరి

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డి.జానకి, మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం వల్ల కలిగే లాభాలను వివరించారు. అలాగే త్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం మరియు రాంగ్ రూట్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై హెచ్చరించారు. ముఖ్యంగా హైవేల్లో ప్రయాణించే వారు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.అనంతరం ఎస్పీ రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సీనియర్ జనరల్ మేనేజర్ లక్ష్మణ్ గుహిలోత్, జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున గౌడ్, రాజాపూర్ ఎస్ఐ శివానందం గౌడ్, పోలీసు సిబ్బంది, కంపెనీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చిరకాల స్వప్నం నెరవేరిన వేళ

**మొదటి పేజీ తరువాయి...**



ఎంతో హర్షిస్తున్నారని, ఇప్పుడు వీరి ఆనందాన్ని చూస్తుంటే నాకు మా ఊరిలో చిన్ననాటి జ్ఞాపకాలతో కూడిన సంతోషం నాకు ఇప్పుడు గుర్తుకొస్తుందని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం జిల్లాలోని జాజిరెడ్డిగూడెం మండలం వేల్పుచర్ల గ్రామానికి రూ.1 కోటి 50 లక్షల నిధులతో నూతనంగా మంజూరైన బీటీ రోడ్డు శంకుస్థాపన, రూ.20 లక్షల నిధులతో నిర్మితమైన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే ధ్యేయంగా పని చేస్తుందని, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం సమతూకంతో చూస్తోందని చెప్పారు.నేను ఉన్నంతకాలం నా నియోజక వర్గంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేరుగా నా వద్దకు రావచ్చని చెప్పుకొచ్చారు. నూతన కార్యాలయంలో కొలువుదీరిన సర్పంచ్ గ్రామ ప్రజలందరినీ కలుపుకు పోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ నూతన భవన నిర్మాణం కోసం రూ.18 లక్షల నిధులు కేటాయిస్తున్నట్లు హామీ ఇచ్చారు.అనంతరం ప్రజలు ఎమ్మెల్యేని గజమాల, పూలబోకెలు, శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెరుకు వెంకటమ్మ వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు మొరపాక సత్యం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి,గుడిపల్లి మధుకర్ రెడ్డి, వేల్పుల రమేష్,ఎంపిడిఓ ఝాన్సీ, డిఈ బాబురావు,ఉప సర్పంచ్ వజ్జె రవి,నాయకులు ఊటుకూరి రవీందర్,చిక్కుల శేఖర్,చెరుకు విజయ్,సంపతి విష్ణు,చెరుకు శైలేందర్,వార్డు సభ్యులు ఖమ్మంపాటి మధుసూదన్, అక్కనేపల్లి రమేష్ గైగుళ్ళ వీరయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిజాన్ని పరిరక్షించుకుందాం

**మొదటి పేజీ తరువాయి...**

సమాజంలో జర్నలిజం నాలుగో స్తంభం లాంటిదని, జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ వార్తలను అందించాలని, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారమయ్యే విధంగా ఉండాలని సూచించారు. జర్నలిజాన్ని ,వాటి విలువలను కాపాడాల్సిన బాధ్యత, ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా వార్తలు అందించాలన్నారు.జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు కానివారిపై దృష్టి సారిస్తామన్నారు, జర్నలిస్టుల ముసుగులో అక్రమ వసూళ్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



పనిచేసే జర్నలిస్టుల లకు మా సహకారం ఎప్పుడూ ఉంటుందని, ఈ సందర్భంగా ఆమె తెలిపారు. నూతన అక్రిడేషన్లు వచ్చిన వెంటనే తమ పరిధిలో జర్నలిస్టులకు, గుర్తింపుగా వారి వాహనాలకు స్టిక్కర్ ను అందిస్తామని, తెలిపారు.ఈ మధ్యకాలంలో జర్నలిస్టులు కాని వాళ్ళు ప్రెస్ అని వాహనాలకు, అంటించుకొని తిరుగుతున్నారని, తమ దృష్టికి వచ్చిందని, అక్రిడేషన్ కార్డు ఉన్నవారు మాత్రమే, వాహనాలకు స్టిక్కర్ ఉండాలని తెలిపారు. జర్నలిస్టులు, సమస్య ఉన్న వార్తను మాత్రమే తమ దృష్టికి తేవాలని తెలిపారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి. మధు గౌడ్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిటేషన్ కార్డు ఇవ్వాలని, జర్నలిస్టు భవన్ కు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయేలా చూడాలని,కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ సీతారాములు, ఎస్పిపిఆర్ఓ రాజ గౌడు, జాతీయ కౌన్సిల్ సభ్యులు మల్యాల బాలస్వామి,రాష్ట్ర హౌస్ సైట్ కో కన్వీనర్ జి. శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు పోలిశెట్టి బాలకృష్ణ, నాగేంద్ర చారి, వెంకట్ గౌడు, జిల్లా కోశాధికారి మన్యం, జిల్లా కార్యదర్శి ,కమల్ రెహమాన్ చిన్న రాజు, క్రమశిక్షణ కమిటీ సభ్యులు పికిలి రాము, తిరుపతయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, ప్రచార కార్యదర్శి రవి, పట్టణ అధ్యక్షులు తైలం అరుణ్ కుమార్ కార్యదర్శి సి ఆంజనేయులు లోకేష్ పాల్గొన్నారు.



# అక్షిత సమరంతో ప్రజల జీవితాల్లో వెలుగులు



### ప్రతిక్షణం ప్రజల ఆకాంక్షల ప్రతిబింబం

### జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్

**వరంగల్, అక్షిత బ్యూరో:** అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక ప్రజల గొంతుకై ప్రజాస్వామ్యానికి పెద్ద పీట వేస్తూ సమాజంలో ఎదురవుతున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలను తట్టి లేపుతూ ఎప్పటికప్పుడు నిజాలు సమాజానికి తెలుపడంలో జర్నలిజం విలువలు పాటిస్తూ సమాజాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న జాతీయ తెలుగు దినపత్రిక అక్షిత సేవలు నేటి సమాజానికి ఎంతో ఉపయోగమని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సౌరం ప్రవీణ్ కుమార్ అన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక అక్షిత 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ విలువలు అంతరించిపోతుందనేటి సమాజంలో సమాజాన్ని తట్టి లేపుతూ నోరులేని వారి గొంతుకై వారి సమస్యల పరిష్కారానికి సమాజానికి తెలియజేస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి ప్రజల ఎదుర్కొంటున్న వివిధ రూపాల సమస్యలు పరిష్కారం కోసం అక్షిత చేస్తున్న కృషి స్లాగనీయమన్నారు.

ఇంతింతై, వటుడింతై అన్న చందంగా అనతి కాలంలోనే ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ ఆకర్షణీయమైన కథనాలతో సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు ఎప్పటికప్పుడు అన్నిటికంటే ముందుగా సుత్తి లేకుండా సూటిగా ప్రచురిస్తూ విలువను కొనసాగిస్తూ ముందుకు సాగుతున్న అక్షిత మరింత ఎదగాలని ఆకాంక్షించారు.

బాలల పరిరక్షణ అధికారులు ఎం మౌనిక,చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్,అక్షిత బ్యూరో చీఫ్ డాక్టర్ పాలడుగుల సురేందర్, హనుమకొండ స్టాపర్ కోడెపాక శ్రీకాంత్ ముల్కనూర్ రిపోర్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా

# ఇంగువ రామకృష్ణ శర్మ ప్రమాణ స్వీకారం

### ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ నేత తుమ్మల యుగేందర్

### కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫ్రెంట్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర శాఖ నూతనంగా నియమింపబడిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకార మహోత్సవము అత్యంత రంగ రంగా వైభవంగా భక్త రామదాసు జన్మ క్షేత్రమైన నేలకొండపల్లి లో శ్రీకర గార్డెన్స్ నందు ఏఐబిఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి సాయినాథ్ అధ్యక్షతన బ్రాహ్మణ ప్రముఖులచే పుర ప్రముఖులచే మరి విశేషంగా విశిష్ట అతిథులుగా విచ్చేసిన కేంద్ర మంత్రివ సముద్రాల వేణుగోపాలాచారి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్ కందిబండ నరసింహారావు నూతన కార్యదర్శులతో చే ప్రమాణ స్వీకారం నిర్వహించినారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఇంగువ రామకృష్ణ శర్మ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీపతి పండితారాధ్యుల సతీష్ చంద్ర తదితర కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించినారు. జిల్లా శాఖ కార్యదర్శిల ప్రమాణస్వీకారం

నిర్వహించారు. సముద్రాల వేణుగోపాల చారి ఉపన్యాసిస్తూ బ్రాహ్మణ సంక్షేమనకు ఎప్పుడూ తోడై ఉంటానని బ్రాహ్మణ సంక్షేమ లక్ష్యంగా పనిచేయాలని నూతన కార్యదర్శులకు సూచించారు.తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ చెర్మన్ గంగు ఉపేంద్ర శర్మ బ్రాహ్మణ బ్రాహ్మణ సంక్షేమాన్ని ఆకాంక్షించారు. అన్నంబట్ల ఫణి కుమార్ శర్మ బ్రాహ్మణ ఐక్యత కొరకు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ యువ నేత తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ బ్రాహ్మణ అభివృద్ధిని కాంక్షిస్తూ మీకు అండదండగా ఉంటానని ఏ కార్యక్రమంలోనైన తోడు గా ఉంటానని నూతన కార్యవర్గాన్ని అభినందించారు.ఈ మహోత్సవంలో పాల్గొన్న కార్యవర్గ అతిధి ప్రముఖులు దుర్గ ఆంజనేయ కుమార్ శర్మ ఇంగువ ఉమా ప్రసాద్ శర్మ వెన్నంపల్లి నిశాంత్ శర్మ లావణ్య చరణ్ నరసింహా మూర్తి తదితర అతిరథ బ్రాహ్మణ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల గొంతుకగా అక్షిత దినపత్రిక

### 2026నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మార్వో పూజారి కిరణ్ కుమార్



**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:** ప్రజా సమస్యలపై నిబద్ధత తో వెలికితీస్తూ నిజాలను నిర్భయంగా రాస్తూ అక్షిత జాతీయ దినపత్రిక ప్రజల మన్ననలు సంపాదించుకుందని హాసన్ పర్తి మండల ఎమ్మార్వో పూజారి కిరణ్ కుమార్ ప్రశంసించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవడంలో అక్షిత దినపత్రిక కీలకపాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు గురువారం తాసిల్దార్ కార్యాలయంలో అక్షిత జాతీయ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను తాసిల్దార్ కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితాన్ని కేంద్రంగా చేసుకొని బాధ్యతయుతమైన జర్నలిజాన్ని కొనసాగించడం అక్షిత దినపత్రిక ప్రత్యేకతగా నిర్వహిస్తుందన్నారు. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని స్పష్టంగా, ధైర్యంగా అందిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో అక్షిత స్టాఫ్ రిపోర్టర్ కొడేపాక శ్రీకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు లు రాజేంద్రప్రసాద్,ఫాజిల్, జీపీఓ నరేందర్, ధరణి ఆపరేటర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## మైనార్టీ గురుకులాల అడ్మిషన్ పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మం మైనారిటీ గురుకుల పాఠశాల గర్ల్స్ యందు 5 వ, 6 వ, 7 వ మరియు 8 వతరగతి ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తుల ప్రారంభ అయిన సందర్భంగా గురువారం నాడు పోస్టర్ ను పాఠశాల యందు జమాఅతె ఇస్లామి హింద్ మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్ ఖమ్మం ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసీం ఎంపీజే ఉప అధ్యక్షులు హకీమ్ మౌలానా సాధిక్ ఇమామ్ మసీద్- ఇ- ఇబ్రహీం ఆర్ ల్సివో ఎం జె అరుణకుమారి పాఠశాల ప్రిన్సిపాల్ ఎం శైలజ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లితండ్రులు సమక్షంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాల అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అధ్యాపకులతో నాణ్యమైన విద్య పోషకాహారంతో పాటు నిరంతర పర్యవేక్షణలో విద్యాబోధన అందిస్తున్నామన్నారు. పాఠశాల నందు 5 వ తరగతి యందు 51 ముస్లిం 5 క్రిస్టియన్స్ 1 జైన్ 1 పార్సి 1 బౌద్ధ 1 సిక్కు 6 వ తరగతి యందు 24 ముస్లిం 7 వ తరగతి యందు 4 ముస్లిం 8 వ తరగతి యందు 8 ముస్లిం సీట్లు ఖాళీగా ఉన్నాయని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఇదే విధంగా దరఖాస్తుల వివరాల కోసం 7331170860 ను సంప్రదించగలరని అన్నారు.

## సీఎం కప్ 2026 ఆటల పోటీలను ప్రారంభించిన సర్పంచ్ బోయిన వేణు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నందు గ్రామ సర్పంచ్ బోయిన వేణు ముఖ్య అతిథిగా పాల్గొని సీఎం కప్ 2026 ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో చలపతిరావు ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వరావు ఉపాధ్యాయులు నాగార్జున సత్యనారాయణ ఉప సర్పంచ్ ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధకులకు శుభవార్త రాబోతుందా..?

### ప్రభుత్వం నుంచి అందుతున్న సంకేతాలు

### సంగిశెట్టి క్రిస్టఫర్ మలిదశ ఉద్యమకారుడు



**వలిగొండ /అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన సాధకులకు శుభవార్త రాబోతుందా అనే సందేహాలు కలుగుతున్నాయని టియు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు.గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఉద్యమకారుల అంశంపై దృష్టి సారించబోతుందనే వార్తలు వస్తున్న నేపథ్యంలో ఉద్యమకారులు ఉద్యమకారుల అంశాన్ని ఎప్పటికప్పుడు పదిలంగా ఉంచాలని ఆయన అన్నారు ఉద్యమకారులను గుర్తించినట్లయితే ప్రభుత్వం మరో పదేళ్లు అధికారంలో ఉండడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు లేకుంటే ఉద్యమకారుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు

## పద్మశాలీల సమస్యలపై రిలే నిరాహార దీక్షలు

### నేతన్నలకు హెల్త్ కార్డులు ఏర్పాటు చేయాలి




**వలిగొండ/ అక్షిత న్యూస్:** వలిగొండ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం మార్కండేయ సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున పద్మశాలి చేనేత కార్మికులు పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్షను చేపట్టి తన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. వారి డిమాండ్లలో చేనేత రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలి.నేతన్న పొదుపు పథకాన్ని నిధులు వెంటనే విడుదల చేయాలి.నేతన్న భరోసా కి నిధులు వెంటనే విడుదల చేయాలి.నేతన్న వర్క్ షెడ్లకు స్థలాలను వెంటనే ఏర్పాటుచేయాలి. నేతన్న అభివృద్ధి కొరకు ప్రభుత్వం నూతన పథకాలను ఏర్పాటు చేసి చేనేతకు బాసత గా నిలవాలి.నేతలకు హెల్త్ కార్డు వెంటనే ఏర్పాటు చేయాలి.చేనేత కార్మికులకు జిఎస్టి తొలగించాలి.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు సాయినియాదగిరి , చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు జెల్లా నరేందర్ (నందు), నామాల జగన్మోహన్, ఎలగందుల లెనిన్, పెండెం విగ్నేష్, వంగరి రమేష్, మిరియాల వెంకటేశం, రాపోలు శ్రీనివాస్, గంజి బాల నరసింహ, ఎక్కలదేవి శ్రీనివాస్ , జెల్లనరహరి, రచ్చ సంతోష్, గర్దాసు మనోహర్, హైట్ పాముల మినయ్య, గుంటి రవీందర్, పారుపల్లి నరసింహ, బోడో కుమార్, మహేశ్వరం చంద్రమౌళి, చిందం యాదగిరి, పసునూరి ప్రభాకర్, బోడ ఈశ్వర్, కర్నాటి వెంకటేశం, చిందం సత్యనారాయణ, సుంకి విక్రమ్, గుంటి రమేష్, కూరపాటి నవీన్, మరియు చేనేత కార్మికులు పాల్గొన్నారు

# నిజాలు నిగ్గు తేల్చడంలో అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక టాప్




### జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ అన్నమనేని అనిల్ చంద్రరావు

**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:** కట్టు కథలు లేకుండా ఉన్నది ఉన్నట్టుగా సమాజానికి తెలియజేస్తూ సాగదీత ధోరణి లేకుండా జర్నలిజం విలువలకు కట్టుబడి నిర్భయంగా వార్తలు ప్రచురిస్తున్న జాతీయ తెలుగు దినపత్రిక అక్షిత అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందిందని హనుమకొండ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ అన్నమనేని అనిల్ చందర్రావు అన్నారు. అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం బాల రక్ష భవన్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ అనిల్ చందర్రావు మాట్లాడుతూ ఎన్నో పత్రికలు కోకొల్లలుగా వచ్చిన సమాజ చైతన్యంలో భాగంగా తనదైన శైలితో నిజాలు నిర్భయంగా ఒత్తిళ్లకు తలగకుండా ముందుకు సాగుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ప్రజా సమస్యలు గొంతు లేని వారి గొంతుకై వినిపిస్తున్న అతి కొన్ని పత్రికల్లో అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక ప్రధానంగా నిరుస్తుందని అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్ కంజరంపల్లి దామోదర్ సందసాని, రాజేంద్రప్రసాద్ హైమావతి వరంగల్ అక్షిత బ్యూరో చీఫ్ డాక్టర్ పాలడుగుల సురేందర్ హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ కోడెపాక శ్రీకాంత్, ఎల్కతుర్తి రిపోర్టర్ శ్రీకాంత్, రామంచ శివ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నెకల్ గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేస్తా

### సర్పంచ్ గుగులోతు భూమిక



**ఇల్లందు /అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా కామేపల్లి పొన్నెకల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన పాలక వర్గం ఎన్నికైన తర్వాత మొదటి సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామంలో కావలసిన మౌలిక వసతులను ఏర్పాటుకు పలు అభివృద్ధి పనులను గుర్తించి తీర్మానాలు చేసి స్థానిక శాసన సభ్యులు కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లి నిధులను తీసుకొస్తామని సర్పంచ్ గుగులోతు భూమిక సమావేశంలో తెలిపారు. పార్టీలకతీతంగా గ్రామాన్ని అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుకుందామని ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడారు.ఈ సమావేశంలో సర్పంచ్ గుగులోతు భూమిక ఉప సర్పంచ్ మల్లెల వసంతరావు పంచాయతీ కార్యదర్శి వసంత పాలకవర్గ సభ్యులు శిలా సాగరపు నాగేశ్వరరావు చల్లా లక్ష్మణ్ ఆలేటి రజిత వీర వెంకటలక్ష్మి కూరాకులమల్లేష్ పల్లెపంగు కృష్ణవేణి కూరాకు ఎల్లమ్మ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి నాయకులు నాగండ్ల వెంకటేశ్వరరావు గ్రామ శాఖ అధ్యక్షులు వల్లభనేని అశోక్ గుగులోతు వీరన్నకిరణ్ రమేష్ తదితరు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయుడిపై దాడి తగదు

### బిఆర్ఎస్ నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లపు రెడ్డి శ్రీధర్ రెడ్డి



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** జోగులాంబ గద్వాల జిల్లా, వడ్డేపల్లి మండలం పైపాడ్ గ్రామంలో సీసీ రోడ్ల శంకుస్థాపన సందర్భంగా అలంపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడిపై ఎంపీ చేసిన దాడిని, అనుచిత వ్యాఖ్యలను బిఆర్ఎస్ నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లపురెడ్డి శ్రీధర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. “ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ఒక శాసనసభ్యుడిని గౌరవించాలనే కనీస స్పృహ లేకుండా, ప్రోటోకాల్ నిబంధనలను తుంగలో తొక్కి కాంగ్రెస్ ఎంపీ వ్యవహరించడం సిగ్గుచేటు,” అని మండిపడ్డారు. శంకుస్థాపన కార్యక్రమంలో ప్రోటోకాల్ లేని మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చేత కొబ్బరికాయ కొట్టించడాన్ని ఎమ్మెల్యే విజయుడు ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పలేక “కొబ్బరికాయ కొట్టడానికి ఎవడ్రా నువ్వు?” అంటూ ఒక దళిత ఎమ్మెల్యేపై ఎంపీ రెచ్చిపోయి దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ అహంకారానికి నిదర్శనమని అన్నారు. రౌడీయిజం చెలాయించాలని చూస్తే బీఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని, ఎమ్మెల్యే విజయుడికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# మహిళా సాధికారత దిశగా కీలక అడుగు

**షాద్‌నగర్ నియోజకవర్గంలో మహిళా సంఘాల భవనాలకు రూ. 10.70 కోట్లు మంజూరు**



**షాద్‌నగర్, అక్షిత ప్రతినిధి :** నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో మహిళా సంఘాల శాశ్వత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.10 కోట్ల 70 లక్షల నిధులు మంజూరు చేసినట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడించారు. మంజూరైన నిధులతో భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామీణ స్థాయిలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, స్వయం సహాయక సంఘాల ద్వారా వేలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని తెలిపారు. అలాంటి మహిళా సంఘాలకు స్వంత భవనాలు లేకపోవడం వల్ల ఇప్పటివరకు అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని పేర్కొన్నారు.

**ఆరు మండలాల్లో సమగ్రంగా భవనాల నిర్మాణం**

షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మహిళా సంఘాల అవసరాలను గుర్తించి, ప్రతి మండలంలో తగిన సంఖ్యలో శాశ్వత భవనాల నిర్మాణానికి ఈ నిధులను కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. భవనాల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తామని, పనుల్లో ఎలాంటి అలసత్వం లేదా అవకతవకలకు అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు.

మహిళలకు స్వంత వేదిక ? ఎమ్మెల్యే "మహిళా సంఘాలకు స్వంత భవనాలు అందుబాటులోకి వస్తే సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఆర్థిక లావాదేవీలు మరింత సులభంగా నిర్వహించుకోవచ్చు. ఇది మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, గ్రామీణ అభివృద్ధికి దోహదపడుతుంది" అని వీర్లపల్లి శంకర్ అన్నారు.

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు మహిళలకే అంకితం**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని భావించి, మహిళా సంఘాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. భవనాల నిర్మాణం పూర్తయ్యాక మహిళలు స్వయం ఉపాధి కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు నిర్వహించుకునేందుకు వీలు కలుగుతుందని తెలిపారు.

**త్వరితగతిన పనులు పూర్తి చేస్తాం**

మంజూరైన నిధులతో వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, నిర్మాణ పనులను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నిర్ణీత కాలవ్యవధిలో భవనాలను పూర్తి చేసి, మహిళా సంఘాలకు అప్పగిస్తామని హామీ ఇచ్చారు.

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు**



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెన్నరావుపేటలో పర్యటించినారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది హాజరు పట్టిక, ఐఎల్ఆర్ వ్యాక్సినేషన్ల స్థితి, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి నివేదికలు పరిశీలించి తగిన సూచనలు చేస్తూ అన్ని కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయాలని ఆన్లైన్లో అప్డేట్ చేయాలని ఆదేశించినారు.

గర్భిణీ స్త్రీలు పిల్లలకు అందించే వ్యాధి నిరోధక టీకాలు సమయానుకూలంగా అందించి వారికి ఎలాంటి వ్యాధులు రాకుండా కార్యక్రమమును విజయవంతం చేయాలని తెలిపినారు.

సీజనల్ గా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎవరికైనా అనారోగ్య సమస్యలు గుర్తించిన వెంటనే పరీక్షలు చికిత్సలు అందించి ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చాలని ఆదేశించినారు.

సంక్రమిత అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పిస్తూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలని ఆదేశించినారు చలికాలం ఎక్కువగా ఉన్నందు వలన ప్రజలకు తగిన ఆరోగ్య సలహాలు అందించాలని ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు నిరంతరము ఇంటింటి సర్వే ద్వారా తెలుసుకొని పరీక్షలు చేసి చికిత్సలు అందించాలని ఆదేశించినారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రతి ప్రభుత్వ వసతి గృహాలకు వెళ్లి విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు రాకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అలాగే వ్యాధి గ్రస్తులు ఎక్కువగా నమోదైన ప్రాంతాలలో ప్రత్యేకమైన మెడికల్ క్యాంపులు నిర్వహించి అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందించాలని తెలిపినారు వైద్య సిబ్బంది ఎవరు కూడా వారి విధి నిర్వహణలో నిర్లక్ష్యము వహిస్తే వారిపైన సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ బి.సరోజ, యం.ఎల్.హెచ్. సహజ, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిసి నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శామీర్ పేటలో హైడ్రా కూల్చివేతలు



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** శామీర్‌పేట్ మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ కాలనీలో గురువారం హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. గత సుమారు 30 ఏళ్లుగా 20 అడుగుల వెడల్పు ఉన్న రోడ్డును కబ్జా చేసి ప్రహరీ గోడ నిర్మించడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదును పరిశీలించిన హైడ్రా సీఐ మల్లేశ్వర్ ఆధ్వర్యంలో అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆక్రమిత రోడ్డుపై నిర్మించిన ప్రహరీ గోడను తొలగించారు. ప్రభుత్వ భూములు, రోడ్ల ఆక్రమణలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు కూడా అక్రమ నిర్మాణాలపై సమాచారం అందించాలని కోరారు.

## గౌడవెల్లిలో దారుణ హత్య



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో దారుణ హత్య ఘటన చోటుచేసుకుంది. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో గ్రామస్థుల నుంచి సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పేయింటింగ్ పని చేసుకుంటూ స్థానికంగా హనుమాన్ ఆలయం సమీపంలో నివాసం ఉంటున్న గోమారం లక్ష్మారెడ్డి (42) రక్తపు మడుగులో మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. ప్రాథమిక విచారణలో గుర్తు తెలియని వ్యక్తి గొడ్డలితో తలపై దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలై లక్ష్మారెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు తేలింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించింది. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు మేడ్చల్ సీఐ సత్యనారాయణ తెలిపారు.

## ఐద్వా జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** అఖిలభారత మహాసభలు హైదరాబాద్ నగరంలో ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు జరిగే ఐద్వా జాతీయ మహాసభలు పోస్టర్ ఆవిష్కరణ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా చేయడం జరిగింది,ఐద్వా 14వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ ఆల్ ఇండియా మహాసభలు జయప్రదంగా జరగాలని మహిళా హక్కులు కోసం నిరంతరం పనిచేస్తున్న ఐద్వా జాతీయ మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మహిళల అభివృద్ధికి తోడ్పాటు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ ట్రెజరర్ కోశాధికారి మాచర్ల భారతి రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం కరుణ, సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు చెరుకు రత్నకుమారి కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి జాజిరి జ్యోతి మిట్టపల్లి నాగమణి పుష్పవల్లి పాకలపాటి ఝాన్సీ రాణి రుద్రమ తదితర మహిళలు పాల్గొన్నారు.

## ఖమ్మం ముస్తఫా నగర్ లో ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం ముస్తఫా నగర్ లో బుధవారం అగండంతో సమ్మక్క సారక్క జాతర ఘనంగా ప్రారంభమైంది. జాతర కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తుపాకుల ఎల్లగౌండ స్వామి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం అన్నదాన కార్యక్రమాన్ని తుపాకుల ఎల్లగౌండ స్వామి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ పూజారి గువ్వల సీతమ్మ జాతర నిర్వాహణ కమిటీ తోట రాము తదితరులు పాల్గొన్నారు.

## సమాన వాటా కోసం బీసీ.ఎస్సీ, ఎస్టీ. జేఏసీ తెగించి పోరాటం

### అట్టడుగు వర్గాల ఏకీకరణ కోసం నిరంతర పోరాటం. రాజ్యాధికార సాధనే అంతిమ పోరాటం



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా కేంద్రంలో గురువారం బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ వరంగల్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ముఖ్య బాధ్యుల సమావేశంనిర్వహించి 24 శనివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ ఎంజీఎం ఎదురుగా వరంగల్ జిల్లా ఆవిర్భావ సభను నిర్వహిస్తున్న సందర్భంగా తెలంగాణలో సామాజిక,న్యాయ,రాజ్యాధికారం కోసం 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలకు సమాన వాటా అన్ని రంగాల్లో రావాలని ప్రజలు సామాజికంగా ఆర్దికంగా రాజకీయంగా అభివృద్ధి చెంది వారి దుఃఖానికి శాశ్వత పరిష్కారం చూపెట్టడం కోసం స్వధర్మ ఉద్యమాన్ని తెలంగాణ రాష్ట్రమంతట ప్రతి జిల్లాలో నిర్మిస్తున్న క్రమంలో వరంగల్ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య రిటైర్డ్ ప్రొఫెసర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా జేఏసీ ఆవిర్భావ సభకు ముఖ్య అతిథులుగా డాక్టర్ విశారథన్ మహారాజ్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ బిసి ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ టి చిరంజీవులు రిటైర్డ్ ఐఏఎస్, రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఆఫ్ హైకోర్టు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్ విచ్చేస్తున్నందున ఈ కార్యక్రమానికి వివిధ కుల సంఘాల నాయకులు వివిధ సామాజిక వేదికలలో పనిచేస్తున్న నాయకులు విద్యావంతులు మేధావులు విద్యార్థులు న్యాయవాదులు మహిళలు ప్రజాస్వామిక ప్రేమికులు 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ అగ్రకుల ప్రజాస్వామికవాదులు మైనార్టీలు హాజరై విజయవంతం చేయాలని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ జాక్ రూపొందించిన గోడ ప్రజలను, చేతిప్రతులను, ఆహ్వాన పత్రికను సామాజిక సేవకులు డాక్టర్ పాలడుగుల సురేందర్,కు అందించారు. కార్యక్రమంలో మేకల సుమన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్, కట్కూరి సునీల్ వరంగల్ జిల్లా కోఆర్డినేటర్, వరంగల్ జిల్లా నాయకులు గాదె పూర్ణచందర్ దామెర శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షిత 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

### ప్రజా సమస్యలపై అక్షిత కథనాలు సమాజానికి దిశానిర్దేశం : జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

### బాధ్యతాయుత జర్నలిజానికి అక్షిత ప్రతీక : డి.ఎస్పీ రెహమాన్

### సమాజ హితమే లక్ష్యంగా అక్షిత పత్రిక కథనాలు:గురజాల గోపి



**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి :** సమాజ హితాన్ని కేంద్రంగా చేసుకుని ప్రజా సమస్యలను నిస్సంకోచంగా వెలుగులోకి తీసుకొస్తున్న అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక సేవలు ప్రశంసనీయమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక 2026 నూతన క్యాలెండర్‌ను ఆయన అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల భద్రత, చట్ట పరిరక్షణ, సామాజిక న్యాయం వంటి అంశాలపై అక్షిత పత్రిక నిరంతరం అవగాహన కల్పిస్తూ బాధ్యతాయుతమైన



జర్నలిజాన్ని కొనసాగించడం అభినందనీయ మన్నారు. గ్రామీణ ప్రాంతాల సమస్యల నుంచి జిల్లా స్థాయి పరిణామాల వరకు వాస్తవాలను నిష్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో అక్షిత పత్రిక కీలక పాత్ర పోషిస్తోందని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా సామాన్యుల గొంతుకగా నిలిచి, ప్రజాస్వామ్య విలువలను కాపాడే దిశగా చేస్తున్న కథనాలు సమాజానికి సరైన దిశానిర్దేశం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ రెహమాన్ మాట్లాడుతూ, ప్రజలు , పాలన మధ్య వారధిగా నిలుస్తూ, చట్టసభ్యత, సామాజిక బాధ్యతలపై అక్షిత పత్రిక ప్రచురిస్తున్న కథనాలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయని అన్నారు. నిజమైన జర్నలిజం సమాజాన్ని సరిదిద్దే శక్తి కలిగిఉంటుందని, ఆ దిశగా అక్షిత పత్రిక తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తోందని అభినందించారు. అలాగే జిల్లా కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి మాట్లాడుతూ, ప్రజా సమస్యలను నిర్భయంగా ప్రశ్నిస్తూ, సామాన్యుల పక్షాన నిలిచే పత్రికగా అక్షిత తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, అక్షిత పత్రిక ప్రజా ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లే విధంగా జర్నలిజాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అక్షిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో దేగల కృష్ణ ప్రసాద్, ఆర్‌సీ ఇంచార్జ్ వెన్నం సతీష్, భాస్కరాచారి, విజన్ ఆంధ్ర బ్యూరో వినోద్, తెలంగాణ వాణి ప్రతినిధి నాగార్జున చారి (జనం సాక్షి) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్‌కు అక్షిత పత్రిక బృందం కృతజ్ఞతలు తెలిపింది.



## రోడ్డు ప్రమాదాలపై మెరుపు స్పందన

# నాగారం పోలీసుల మానవతా సేవలు

### డోర్ స్టెప్ ఎఫ్ ఐ ఆర్‌తో ప్రజలకు చేరువైన నాగారం పోలీస్ సేవలు

### ప్రమాద బాధితుల వద్దకే ఫిర్యాదు స్వీకరణ అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు

### రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల పాత్ర కీలకం

### నాగారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్. చిరంజీవి

**నాగారం అక్షిత న్యూస్ :** రోడ్డు ప్రమాదాల విషయంలో వేగవంతమైన స్పందన, మానవతా దృక్పథం, ప్రజలకు న్యాయం చేరువ చేసే విధానానికి నాగారం పోలీసులు మరోసారి ఆదర్శంగా నిలిచారు. డోర్ స్టెప్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ, రోడ్డు ప్రమాద బాధితుల వద్దకే వెళ్లి ఫిర్యాదు స్వీకరించి అక్కడి నుంచే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఎఫ్ఐఆర్ కాపీని బాధితులకు అందించడం ద్వారా పోలీసు సేవలకు మంచి స్పందన లభించింది. మండల పరిధిలోని శాంతినగర్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటీ ప్రమాదానికి గురైంది. స్కూటీపై ప్రయాణిస్తున్న నోహిత్, ఉదయ్ అనే ఇద్దరు యువకులకు గాయాలు కావడంతో స్థానికులు



వెంటనే అప్రమత్తమయ్యారు. మానవతా దృక్పథంతో స్పందించిన గ్రామ ప్రజలు ప్రమాద సమాచారాన్ని నాగారం ఎస్సై ఎస్. చిరంజీవికి ఫోన్ ద్వారా తెలియజేశారు. సమాచారం అందుకున్న క్షణాల్లోనే ఎస్సై చిరంజీవి తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన యువకుల పరిస్థితిని గమనించి ఆలస్యం చేయకుండా అంబులెన్స్ ఏర్పాటు చేసి, వారిని సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ బాధితులకు తక్షణ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నారు. ఇదే సందర్భంలో బాధితులు పోలీస్ స్టేషన్కు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఆస్పత్రిలోనే వారి నుండి ఫిర్యాదులు స్వీకరించి అక్కడి నుంచే కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాఫీని బాధితులకు అందించామని ఎస్సై ఎస్. చిరంజీవి తెలిపారు. ఇది ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ అయ్యేలా చేసిన కీలక అడుగు అని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందించిన స్థానిక ప్రజల బాధ్యతాయుత ప్రవర్తన, సమయస్ఫూర్తిని అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రమాద సమయంలో ప్రజలు భయపడకుండా సమాచారం అందించడం వల్లే బాధితులకు ప్రాణపాయం తప్పిందని తెలిపారు. అలాగే రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే పోలీసులకు, అత్యవసర సేవలకు సమాచారం ఇవ్వడం సామాజిక బాధ్యత అని సూచించారు. మొత్తంగా నాగారం పోలీసులు చూపిన వేగవంతమైన స్పందన, మానవతా సేవా భావం, ప్రజా అనుకూల పోలీసింగ్ ప్రజల్లో నమ్మకాన్ని మరింత బలపరస్తుంది. "పోలీసులు ప్రజల కోసం"అనే నినాదాన్ని కార్యరూపంలో చూపుతూ, నాగారం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతతో పాటు సేవా దృక్పథాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# యంఆర్‌పియస్ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం

### కర్ల రాజేష్ లాక్ ప్ డెత్ కు ప్రధాన కారకులైనచిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలి

### రాజకీయ పార్టీలు సామాజిక

### ప్రజా సంఘాల నాయకుల డిమాండ్



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** నవంబర్ 16న పోలీసుల చిత్రహింసల వల్ల లాకప్ డెత్ కు గురి అయిన కోదాడ పట్టణ కేంద్రానికి చెందిన కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడు అయినటువంటి నాటి చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేసి సర్వీస్ నుంచి తొలగించి హత్య కేసు నమోదు చేసి వెంటనే రిమాండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ యొక్క సమావేశానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కందుకూరి సోమన్న మాదిగ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి

ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎంపీపీ సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎల్సోజు దీని దయాల్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, సామాజిక ఉద్యమ నాయకులు టిఆర్ఎస్ జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్,

రజక సంఘం మండల అధ్యక్షుడు పులిమామిడి సోమన్న, ఎం సి పి ఐ మండల కార్యదర్శి నలుగురి రమేష్ మాట్లాడుతూ కోదాడలో లాకప్ డెత్ కు గురైన కర్ల రాజేష్ హత్యకు ప్రధాన కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ ని సస్పెండ్ చేయకుండా నాటి డిఎస్పి శ్రీధర్ రెడ్డి ని సస్పెండ్ చేయకుండా కేవలం ట్రాన్స్ఫర్ చేసి. ప్రతాప్ లింగం అనే కోదాడ సిఐ ని సస్పెండ్ చేయడం అంటే ఇది ముమ్మాటికీ కులతత్వమేనని విమర్శించారు హత్యలో ఏ వన్ గా ఉన్నసురేష్ రెడ్డి మీద ఇతర శాఖల అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఉద్యమ కార్యాచరణలో తామంతా ఫిబ్రవరి 5న చలో కలెక్టరేట్ కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమంలో ఫిబ్రవరి 2న తిరుమలగిరిలో జరిగే ఎమ్మార్పీఎస్ బహిరంగ సభతో పాటు జరిగే ప్రతి కార్యక్రమంలో ప్రత్యక్ష పోరాటంలో భాగస్వామ్యం అవుతామని తెలిపారు. ప్రభుత్వాలు పోలీసు యంత్రాంగం రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా వ్యవహరించాలని శిక్షలు కోర్టుల ద్వారా నిర్ణయాలు జరగాలని పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని దళితులను ఇతర అణగారిన వర్గాలను అక్రమ కేసులు పెడుతూ హత్యలు చేస్తే చట్టబద్ధంగా ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతామని తెలిపారు. నేరం చేసిన వారు ఎవరైనా చట్టపరంగా శిక్షలు ఎదుర్కోవాల్సిందేనని తెలిపారు.

ఈ యొక్క కార్యక్రమంలో జై భారత్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దుస్సా రామ్మూర్తి, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల వెంకన్న, బీసీ సంఘంజిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, రజక సంఘం మండల కార్యదర్శి పులిమామిడి బిక్షం,వడ్డెర సంఘం మండల అధ్యక్షులు ముద్దంగుల యాదగిరి, గిరిజన సంఘం మండల నాయకులు భూక్య విజయ నాయక్,ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మున్సిపాలిటీ నాయకులు కందుకూరి మల్లయ్య, గద్దల అనుదీప్, బోడ సాయి, మల్లెపాక అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం సమ్మక్క సారక్క తల్లులను

# దర్శించుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**వరంగల్, అక్షిత బ్యూరో:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన మేడారం జాతరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తో పాటు రాష్ట్ర కమిటీ కూడా హాజరయ్యారు. అడవి తల్లి ఒడిలో, జంపన్న వాగు ఒడ్డున వెలసిన శ్రీ సమ్మక్క?సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఎత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించారు.

అడవిబిడ్డల ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపాలైన సమ్మక్క?సారలమ్మ తల్లులను దర్శించుకోవడం గర్వకారణమని



ఈ సందర్భంగా మల్లన్న తెలిపారు. అనంతరం సంప్రదాయ రీతిలో ఎత్తు బంగారం సమర్పించి తల్లుల ఆశీర్వాదం పొందారు. మేడారం జాతర గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మాభిమానానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు.

అలాగే ములుగు జిల్లా పరిధిలో ఉన్న కొన్ని గిరిజన గూడాలను సందర్శించి వారి స్థితిగతులను తెలుసుకొని వారి జీవనశాలి ఎలా ఉంటుందో వారితో మాట్లాడి తెలుసుకున్నారు

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వివిధ జిల్లాల నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## కోదాడ లోకల్ ఆటోవాలా ఎన్నికలు



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ పట్టణంలో లోకల్ ఆటోవాలా ఎన్నికలు ఈరోజు ఏకగ్రీవంగా జరిగాయి. యూనియన్ అధ్యక్షుడిగా కోళ్ళూరి వెంకటేశ్వర్లు , ప్రధాన కార్యదర్శి కట్టెల తేజ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా ఉపాధ్యక్షులుగా సోమపంగు నాగరాజు, మురళి ప్రకాష్ కార్యదర్శులుగా , దారావత్ శీను కుమార్ ,జానీ పాషా, గరిడేపల్లి వెంకటేశ్వర్లు , సైదులు, పోలంపల్లి ఉపేందర్, కార్యవర్గ సభ్యులు గా రమేష్ బాబు, వెంకట్ రెడ్డి, నెమ్మది కాంతారావు, రాజు, సురేష్, జానీమియా, లను నియమించినట్లు నూతన అధ్యక్షలు కొల్లూరి వెంకటేశ్వర్లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో నడిపే వాళ్ళు మత్తు పానీయాలకు దూరంగా ఉండి రూల్స్ పాటిస్తూ రోడ్డు మీద ఎలాంటి యాక్సిడెంట్లు జరగకుండా జాగ్రత్త పడాలని అన్నారు ఈ కార్యక్రమంలో కోదాడ లోకల్ ఆటో డ్రైవర్లు మరియు ఓనర్లు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు భద్రత మన భాధ్యత కావాలి

### సత్తుపల్లి ఎంవీఐ శ్రీనివాసరావు




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** వాహనం నడిపేటప్పుడు “మన వారు ఇంటివద్ద మనకోసం ఎదురు చూస్తున్నారు”. అనే విషయం గుర్తెరగాలి. వాహనం నడిపేటప్పుడు మన జాగ్రత్త తో పాటు ఎదుటివారి అజాగ్రతను అంచనావేయాలి. రోడ్డు భద్రత మన అందరి బాధ్యత కావాలని సత్తుపల్లి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే. ఎన్. శ్రీనివాసరావు అన్నారు.

రోడ్డు భద్రత మాస ఉత్సవాలు ( జనవరి 1 నుంచి 31 వరకు) సందర్భంగా సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఎంవీఐ మాట్లాడుతూ.... హెల్మెట్, లైసెన్స్ లేకుండా , సెల్ ఫోన్ మాట్లాడుతూ,మద్యం సేవించి వాహనం నడపకూడదని, వాహనం నడిపేటప్పుడు అతివేగం, అజాగ్రత్త తగదని సూచించారు.

## పుర ప్రచారం షురూ

### ప్రచారంలో కొండ ప్రశాంత్ రెడ్డి



**దేవరకద్ర, అక్షిత న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బైక్ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కొత్తగా అయినటువంటి దేవరకద్ర మున్సిపాలిటీ అన్ని వార్డులో బీజేపీ గెలిచి మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు సూచించారు దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే బిజెపి జెండా ఎగురవేయాలి. మున్సిపాలిటీకి వచ్చే నిధులన్నీ కేంద్ర ప్రభుత్వానివే అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజు,తెలంగాణ ఓబిసి కన్వీనర్ దేవన్నసాగర్, దేవరకద్ర మునిసిపాలిటీ ఇన్చార్జ్ కొండా వెంకటేశ్వర రెడ్డి, సత్యనారాయణ, నాగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, శ్రీశైలం చారి, కెపిఆర్ యూత్ అధ్యక్షుడు రాజు, హోటల్ అంజి, తిమ్మన్న,రాచాల రాజు, వెంకటేష్,గణేష్, దేవరకద్ర మున్సిపాలిటీ చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక
శుక్రవారం । 23। జనవరి । 2026

## తపస్ క్యాలెండర్ల పంపిణీ



**కొడిమ్యాల, అక్షిత న్యూస్ :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)మండల శాఖ అధ్యక్షులు ఏనుగు ఆదిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తపస్ క్యాలెండర్లను పంపిణీ చేయడం జరిగింది. మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల అధికారులకు, పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు, జూనియర్ కళాశాలలో, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ క్యాలెండర్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి వీరమల్ల వెంకటరమణారావు, తపస్ మండల అధ్యక్షులు ఏనుగు ఆదిరెడ్డి, జిల్లా బాధ్యులు గోనెపల్లి శ్రీనివాస్, కళ్యాణ్, రాజన్న, శ్రావణి, గీత, పల్లవి, మండల బాధ్యులు బొమ్మ సురేష్, ఎర్రోజు మోహనాచారి, మన్మథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ప్రతిభ కనబరిచిన పోలీసులకు నగదు రివార్డు

**జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా, ప్రజలకు పూర్తి భద్రత కల్పిస్తూ నిర్వహించడంలో ఎలక్షన్ సెల్ పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. వారి కృషి ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వంటిదని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా కృషి చేసిన ఎలక్షన్ సెల్ పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి నగదు రివార్డు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ఎన్నికల నిబంధనల అమలు, పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా ఎలక్షన్ సెల్ పోలీస్ అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించారని ఎస్పీ తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు ప్రణాళికతో భద్రతా ఏర్పాట్లు చేయడం, సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ, పోలింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తతతో విధులు నిర్వహించడం ద్వారా జిల్లాలో ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా ముగిసాయని ఆమె వెల్లడించారు.

ఈ సందర్భంగా ఎన్నికల విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎలక్షన్ సెల్ పోలీస్ అధికారులు, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, రామేశ్వర్ రెడ్డి, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, పోలీసుసిబ్బంది, వెంకటన్న గౌడ్, రవీంద్రబాబు, నగేష్, శ్రీనునాయక్, రంజిత్ లను జిల్లా ఎస్పీ నగదు రివార్డులతో అందజేసి అభినందించారు. వారి సేవలు పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొంటూ, రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కూడా ఇదే స్థాయిలో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి,స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, రామేశ్వర్ రెడ్డి, పోలీసు అధికారులు, ఎలక్షన్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్షిత నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా డీఐపీఆర్ఓ అస్గర్



**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత న్యూస్:** సమాజ హితాన్ని కేంద్రంగా చేసుకుని ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకొస్తున్న అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక సేవలు అభినంద నీయమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమాచార ప్రజాసంబంధాల అధికారి (డీఐపీఆర్ఓ) అస్గర్ అన్నారు.బుధవారం జిల్లా సమాచార శాఖ కార్యాలయంలో అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఆయన అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఐపీఆర్ఓ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజా సమస్యలపై బాధ్యతాయుతంగా స్పందిస్తూ, సమాజానికి దిశానిర్దేశం చేసే కథనాలను అక్షిత పత్రిక ప్రచురించడం అభినందనీయమని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల సమస్యలతో పాటు జిల్లా స్థాయి పరిణామాలను సైతం ప్రజల ముందుకు తీసుకువెళ్లడంలో అక్షిత పత్రిక తనదైన ముద్ర వేసిందని అస్గర్ తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి స్వతంత్ర, నైతిక విలువలతో కూడిన జర్నలిజం అవసరమని, ఆ దిశగా అక్షిత పత్రిక నిరంతరం కృషి చేస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అక్షిత బ్యూరో, ప్రతినిధులు, పత్రిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా డీఐపీఆర్ఓ అస్గర్‌కు అక్షిత పత్రిక బృందం కృతజ్ఞతలు తెలిపింది.

## లచ్చన్నగూడెం ఐకెపి కొనుగోలు కేంద్రానికి ధాన్యం అమ్మిన రైతులకు చుక్కెదురు

**మిల్లర్ల దగాతో లక్షల రూపాయలు నష్ట పోయామంటు రైతులు ధర్నా**

**నాయబ్ తహాశీల్దార్ బంతిరాంకు వినతి**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలనీలో గల లచ్చన్నగూడెం గ్రామంలో రైతుల నుంచి గత ఏడాది సారవ వరి పంట కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్మిన రైతులకు చుక్కెదురు అయ్యింది.నేలకొండపల్లి కి చెందిన సహస్ర రైస్ మిల్లు,అరుణాచల శివ రైస్ మిల్లు ల యాజమాన్యాలు క్వింటాల్ ధాన్యానికి 14 కేజీలు చొప్పున కటింగ్ చేసి ట్రక్ షీట్ లలో రాసి పంపి అట్టి వాటికి మాత్రమే సొమ్ము జమ చేశాక నష్టపోయిన 24 మంది రైతులు తాము మోస పోయామనితెలుసుకున్నారు.సుమారుగా బోనస్ తో కలిపి 30 లక్షలవరకు నష్టపోయినట్లు నిర్ధారణకు వచ్చి గురువారం తమకు న్యాయం చేయాలని మిల్లర్ల దగాతో లక్షల రూపాయలు నష్టం జరిగిందని,అట్టి మిల్లర్లకు లైసెన్సులు రద్దు చేయాలని కోరుతూ ప్రదర్శన చేసి తాహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.నాయబ్ తాహాశీల్దార్ బంతిరాం కు వినతిపత్రాన్ని ఇచ్చారు.ఆయన స్పందిస్తూ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ముందు చెప్పారు గానీ కేజీ లు సంఖ్య చెప్పలేదని,ట్రక్ షీట్ లో ఐకెపి సిబ్బంది రాసిన బస్తాల సంఖ్యను,క్వింటాళ్ల సంఖ్యను మిల్లర్లు ఎలా కొట్టి వేసి తక్కువగా రాసి సంతకం పెట్టి ముద్ర వేస్తారని,గ్రేడ్ ఏ అని నిర్ధారించి రాసి కోత ఎలా విధిస్తారని ఆవేదనను నాయబ్ తహశీల్దార్ బంతిరాం వద్ద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో:సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్,బాధిత రైతులు ఇమ్మడి మల్లేశ్వరరావు,నాయుడు శ్రీనివాసరావు,బోయినపల్లి సత్యనారాయణ,రాయల నరసింహారావు,ఇమ్మడి శంకర్ రావు,అన్నపురెడ్డి కృష్ణయ్య,పతేపరుపు అంజారావు,హనుమంతరావు,మాణికల రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండొద్దు

**వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి**

**ఎన్.పి.డి.సి.ఎల్. సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి**



**ఆసిఫాబాద్,అక్షిత ప్రతినిధి:** విద్యుత్ వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని ఎన్.పి.డి.సి.ఎల్. సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో విద్యుత్ శాఖ సి.ఈ. (ఆపరేషన్ 1) అశోక్ తో కలిసి కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసే విధంగా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోని వినియోగదారులకు మరింత మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు జిల్లాలోని లింగాపూర్ మండల కేంద్రంలో 3 కోట్ల 99 లక్షల రూపాయలతో 33/11 విద్యుత్ ఉపకేంద్రం, కెమెరా మండలం ధనోరా గ్రామంలో 2 కోట్ల 30 లక్షల రూపాయలతో 33/11 విద్యుత్ ఉపకేంద్రం, ఆసిఫాబాద్ మండలం వావుడం గ్రామంలో 2 కోట్ల 64 లక్షల రూపాయలతో 33/11 విద్యుత్ ఉపకేంద్రం, చింతల మానేపల్లి మండలం గూడెం గ్రామంలో 2 కోట్ల 32 లక్షల రూపాయలతో 33/11 విద్యుత్ ఉపకేంద్రం, జిల్లా కేంద్రంలో 1 కోటి రూపాయలతో విద్యుత్ సబ్ స్టోర్, 1 కోటి 70 లక్షల రూపాయలతో సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ కార్యాలయం నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వంగిన, విరిగిన విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న విద్యుత్ తీగలు, జనసంచార ప్రాంతాలలో గల ట్రాన్స్ఫార్మర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యుత్ ప్రమాదాల నివారణ దిశగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ ఎస్ ఈ (ఆపరేషన్) ఉత్తం జాడే, మంచిర్యాల జిల్లా విద్యుత్ ఎస్ ఈ (ఆపరేషన్) బి.రాజన్న, డి.ఈ.ఈ.లు, ఎస్.ఎ.ఓ.లు, ఎ.డి.ఈ.లు, ఎ.ఈ.లు, ఎ.ఎ.ఓ.లు పాల్గొన్నారు.